హైదరాబాద్ | శుక్రవారం |
నవంబర్ | 25 | 2016
సాక్షి

# వేయింగ్ మిషన్‌తో రైతులకు సరైన న్యాయం

చాదర్‌ఘాట్:

మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చే సరుకులను తూకంలో వ్యాపారస్తులు మోసం చేయకుండా ఉండేందుకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ 'వేయింగ్ హ్యాండ్ హెల్డ్ మిషన్' మార్కెట్‌లో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పార్థసారథి అన్నారు. గురువారం మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఉల్లిగడ్డల మార్కెట్‌ను ఆయన సందర్శించారు. ఈక్రమంలో అరుణసాయి ట్రేడర్స్‌లో రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చిన వేయింగ్ మిషన్ పరికరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వేయింగ్ మిషన్‌ను నామ్‌కు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి కమీషన్‌దారులు ఉల్లి కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ కార్యాలయం ఏర్పాటు చేసిన నామ్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. మార్కెట్‌లో అధికారులు అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే జాయింట్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. వేయింగ్ మిషన్ ద్వారా రైతులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మల్లేశ్, ఎస్‌జీఎస్ రాజశేఖర్ రెడ్డి ఉద్యోగులు వెంకట్ రెడ్డి, మురళీధర్ వ్యాపారులు చేగూరి వెంకట రమణ, అనిల్‌కుమార్, తారక వెంకటేశం, వంజరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మిషన్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ పార్థసారథి